

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త


# మిమ్మల్ని ప్రజలు ఎప్పటికి విశ్వసించరు

## జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త** పార్టీని నాయకుడిని మోసం చేసి పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్న ఎమ్మెల్యే, ఎంపిలను ప్రజలు ఎప్పటికి విశ్వసించబోరని నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. నెల్లూరు బాగుంట లేఔట్‌లోని వైఎస్ఆర్‌సిపి జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలవని వారిని గౌరవించి సామాజిక న్యాయంలో భాగంగా అణచి వేయబడుతున్న వర్గాల వారిని సైతం గుర్తించి రాజ్యసభ, శాసన మండలికి పంపితే పదవులను అనుభవించిన వాళ్ళే జగన్‌ని మోసం చేయడం సరైన నిర్ణయం కాదన్నారు. చంద్రబాబు హామీలను అమలు చేయలేక పార్టీ పిరాయింపులను ప్రోత్సహించి డైరెర్షన్ పాలిట్రిక్స్ చేస్తున్నారని తెలిపారు. అమ్మఒడి ఇప్పటి వరకు ఒక్కటి కూడా అమలు చెయ్యలేదు అని గుర్తు చేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పార్టీకి నమ్మక ద్రోహం చేసిన వారికి భవిష్యత్తు ఉండదనే విషయాన్ని పార్టీ మారే వాళ్ళు గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు. పెద్దలు బల్లి దుర్గా ప్రసాద్‌ని టిడిపి నిర్లక్ష్యం చేస్తే 2019లో జగన్ టటికెట్ ఇచ్చి ఎంపిగా గెలిపించుకున్నారు. ఆయన మరణాంతరం బల్లి కళ్యాణ్ చక్రవర్తికి ఎమ్మెల్సీ ఇచ్చారు. అలాగే బీద మస్తాన్ రావుని గౌరవించి పార్టీలో చేరగానే ఎంపిగా అవకాశం ఇచ్చారు. అలాంటిది అధికారం కోసం నేడు వారు పార్టీ మారాలనుకోవడం దారుణం అన్నారు. టిడిపి నిర్లక్ష్యం చేసిన వారిని జగన్ అక్కున చేర్చుకుని పదవులు ఇస్తే వాళ్లే ఇప్పుడు జగన్‌ని మోసం చేస్తున్నారని తెలిపారు. ఏ ఉద్దేశ్యంతో వీరు పార్టీలు మారుతున్నారో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. రాజకీయాల్లో ఉన్నంత కాలం జగన్‌తోనే ఉంటానని పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## వనమహోత్సవంలో పాల్గొన్న మంత్రి, ఎంపి



**సంగం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** సంగం మండలం వంగల్లు గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన వనమహోత్సవ కార్యక్రమంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్వహస్తాలతో చెట్లు నాటారు. అటవీ శాఖాధికారులు మంత్రికి,ఆనంకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి,ఎంపి మాట్లాడుతు పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని అన్నారు.ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా అటవీశాఖాధికారి చంద్రశేఖర్, కావలి సబ్‌డిఎఫ్ఓ డిఎఫ్ఓ రాజశేకర్,ఆత్మకూరు రేంజి ఆఫీసర్ శేఖర్,డిఎఆర్ఒ పిచ్చిరెడ్డి .ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఒ మధులత,డిఎప్‌వో చంద్రశేఖర్, తాహసిల్దారు సోమ్లానాయక్, ఎండోమెంట్ ఇనస్పెక్టర్ చైతన్య, ఆలయ అభివృద్ధి దాతలు,టిడిపి నాయకులు గుళ్ళ పల్లి శ్రీనివాస్‌యాదవ్, ఆనం ప్రసాద్‌రెడ్డి,సూరా శ్రీనివాసులురెడ్డి,కోటు రమణారెడ్డి,కర్నాటి రవీంద్రరెడ్డి, కనుమూరు సుధాకర్‌రెడ్డి, దువ్వూరు దయాకర్‌గౌడ్, వేణుబాలు,మెట్టు విజయకృష్ణారెడ్డి, పూసాల శ్రీదర్,నాగిశెట్టి శ్రీనివాసులు, చెన్నూరు మోహన్‌రెడ్డి, నెల్లూరు పెంచలయ్య,తలుపూరు పాడు బాబు,ఖాదర్‌బాషా, మానికల కృష్ణమూర్తి జనసేన నాయకులు ఆత్మకూరు నియోజకర్గం జనసేన పార్టీనాయకులు నలిశెట్టి శ్రీదర్, మండల నాయకులు బాను,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి స్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన తలతోటి మస్తాన్



**కందుకూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త** రాష్ట్ర మంత్రి శ్రీ బాల వీరాంజనేయస్వామిని ఆదివారం ఆయన నివాసంలో కందుకూరు పట్టణానికి చెందిన టీడీపీ యువ నాయకులు తలతోటి మస్తాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కందుకూరుకి చెందిన అంబటి మాధవరావు అల్లుడు జరుగుమల్లి మండలం సదుగుపాడు గ్రామానికి చెందిన పర్రె వెంకటకృష్ణ హైదరాబాద్‌లో కొన్ని రోజుల కిందట యాక్సిడెంట్ అయి చికిత్స పొందుతున్న సందర్భంగా అతనికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయాలని మంత్రి స్వామిని కోరడం జరిగిందని మస్తాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సింగరాయకొండ పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి రామకృష్ణ, కే.రాజు, టీడీపీ నాయకులు ఉన్నారు.

## పోలేరమ్మ పొంగళ్ళలో పాల్గొన్న ఎంఎల్ఎ కాకర్ల



**జలదంకి, సెప్టంబర్1, ప్రభాతవార్త:** జలదంకి పంచాయతి పరిధిలోని కమ్మపాళెంలో ఆదివారం నిర్వహించిన గ్రామ దేవత పోలేర్మ పొంగళ్ళ లో ఉదయగిరి నియోజకవర్గ శాసన సభ్యుడు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈసం దర్బం నిర్వహణా కమిటివారు ఎంఎల్ ఎను సాదరంగ ఆహ్వానించారు కాకర్ల అమ్మవారిని దర్శించుకొని తీర్ధప్రసాదా లు స్వీకరించారు .కమిటివారు, గ్రామస్తులతో ఆయన మాటామంతి పంచుకున్నారు. సమస్యలపై ఆరాతీశారు.ఏవైనా వుంటే వెంటనే పరిష్కారచర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఆయన వెంట రాష్ట్ర పోలీస్ హౌసింగ్ మాజీ చైర్మన్ తదితరులు రాగ ఆలయ నిర్మాణదాత కొండపనాయుడు కూటమి నేతలు నిమ్మలపల్లి రామచైతన్య,గంటా అశోక్,కుంకు వెంకటేశ్వర్లు తదితరులు కలసి అమ్మవారి వేడుకలో పాల్గొన్న సందర్బంగ ధన్యవాదాలు తెలిపారు.

## మెట్టప్రాంత ప్రజల దాహార్తిని తీర్చే వరప్రసాదిని విపిఆర్ అమృతధార



**మర్రిపాడు, సెప్టెంబర్1ప్రభాతవార్త :** మెట్టప్రాంత ప్రజల దాహార్తిని తీర్చే వరప్రసాదిని విపిఆర్ అమృతధార అని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి లో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ అమృతధార పేరుతో నిర్మించిన రెండు మినరల్ వాటర్‌ప్లాంట్లను పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలసి మంత్రి ఆనం ప్రారంభించారు. బ్రాహ్మణపల్లి ఎస్సీ కాలనీలో ఒక వాటర్‌ప్లాంట్ , మెయిన్ గ్రామంలో మరో వాటర్ ప్లాంట్‌ను మంత్రి ఎంపి ప్రారంభించారు. ఈసంర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ప్రనజలకు సేవ చేయాలనే గొప్ప హృదయమున్న వ్యక్తి వేమిరెడ్డి ప్రనభాకర్‌రెడ్డి అన్నారు. ఆయన సేవా భావాన్ని కొనియాడారు. పేదలకు మంచి చేయాలనే ఉద్దేశంతోనే అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. మెట్టప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు విపిఆర్ ఫౌండేషన్ పేరుతో మినరల్ వాటర్‌ప్లాంట్‌ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నారన్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట ఆలదుతూ గ్రామాల్లో ప్రజల తాగునీటి ఇబ్బందులను తీర్చాలనే లక్ష్యంతోనే సేవా భావంతో మినరల్ వాటర్‌ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 2017లో ఉదయగిరిలో ఆర్‌వో ప్లాంట్లను ప్రారంభించామన్నారు. ఈప్రాంతాల్లో ఫ్లోరోసిస్ సమస్య ఎక్కువగా ఉండడంతో వాటర్‌ప్లాంట్లను సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. తొలుత వాటర్‌ప్లాంట్లను ప్రారంభించి మహిళలకు మంచినీటిని అందజేశారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రనజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## సోమశిల జలాశయానికి 19వేల క్యూసెక్కుల వరదనీరు



**అనంతసాగరం, సెప్టెంబర్1 ప్రభాత వార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఆదివారం సాయంత్రానికి 19,750క్యూసెక్కుల వంతున వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో 37.59టిఎంసిల నీటిమట్టం చేరుకుంది. జలాశయం నుంచి దిగువకు ఎస్ఎఫ్‌సి కెనాల్‌కు 5క్యూసెక్కులు, పెన్నా డెల్టాకు 550క్యూసెక్కులు, కండలేరు వరదకాలువకు 6వేల క్యూసెక్కుల వంతున దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయం లో 93.577మీటర్ల మేర నీటి మట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# టిడిపి హాయంలో ఆలయాల అభివృద్ధికి పెద్ద పీట

## దేవాదాయశాఖ మంత్రి ఆనం





**సంగం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశానుసారం ఆలయాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నట్లు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. సంగం మండలం చెర్లో వంగల్లు గ్రామంలో శ్రీకామాక్షిదేవి సమేత భీమలింగేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం,కుంభాభిషేకం కార్యక్రమంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈకార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ శుకృతమని అన్నారు. టిడిపి ప్రభుత్వం హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేస్తుందని చెప్పారు.తిరుమల తిరుపతి దేవస్థానం నుండే ఆలయాల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏడు ఆలయాలతోపాటు 6 ఎ కేటగిరికి చెందిన 231 దేవాలయాల్లో ఆహ్లాదకర వాతావరణం,భక్తి భావం ఉట్టిపడేలా అద్భుతంగా తీర్చి దిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఆలయాలలో రుచికరమైన ప్రసాదం తయారిలో ఏ గ్రేడు పదార్దాలని వినియోగించేలా ఆదేశించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో 5400 ఆలయాలకు దూపదీపనైవేద్యం స్కీం ద్వారా ఇచ్చే 5 వేలును పది వేలకు పెంచుతున్నట్లు చెప్పారు. అర్చకులకు ఇచ్చే 10 వేల రూపాయాలు జీతం 15 వేలు చేస్తున్నట్లు పేర్కున్నారు. టిటిడి శ్రీవాణి ట్రస్టు ద్వారా నూతన ఆలయాలకు ఇచ్చే 10 లక్షల ఆర్ధికసహాయాన్ని 20 నుండి 25 లక్షలులోపు అందించాలని సిఎం ఆదేశాలిచ్చినట్లు పేర్కున్నారు. రాష్ట్రంలో ఆలయాల పునర్నిర్మాణం, అభివృద్దే ప్రధాన లక్ష్యంగా దేవాదాయ శాఖ పనిచేస్తుందని అన్నారు. అనంతరం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు గత ఐదేళ్ళలో ఆలయాల్లో ఇలాంటి ఉత్సవాలు,ఆలయాల అభివృద్ధి అనే విషయాలు అసలు చూడలేదని అన్నారు. తొలిసారిగా సంగం మండలంలో వంగల్లు గ్రామంలో కుంభాభిషేక పూజల్లో పాల్గొనడం చాలా సంతోషకంగా ఉందని అన్నారు.రాష్ట్రంలో ఆలయాలన్ని సరికొత్త శోభను సంతరించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆనంకి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి మంగళవాయిద్యాలతో పూర్ణకుంభంతో ఆలయ చైర్మన్ పగడాల రఘురామయ్య,అర్చకులు ఘన స్వాగతం పలికారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సంగం రాజరాజేశ్వరనాంద పీఠాదిపతులు రాజరాజేశ్వరనాందస్వామి కుంభాభిషేక జలాలను తీసుకొని వెళ్లి కలిశాలపైన అభిషేకానికి అర్చకులకు అత్యంత భక్తి శ్రద్దలతో అందించారు. ఆనం రంగమయూరిరెడ్డి,రవీంద్రరెడ్డి,తాళ్లూరు గిరినాయుడు, ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఒ మధులత,డిఎప్‌వో చంద్రశేఖర్, తాహసిల్దారు సోమ్లానాయక్, ఎండోమెంట్ ఇనస్పెక్టర్ చైతన్య, ఆలయ అభివృద్ధి దాతలు,టిడిపి నాయకులు గుళ్ళ పల్లి శ్రీనివాస్‌యాదవ్, ఆనం ప్రసాద్‌రెడ్డి ,సూరా శ్రీనివాసులురెడ్డి,కోటు రమణారెడ్డి,కర్నాటి రవీంద్రరెడ్డి, కనుమూరు సుధాకర్‌రెడ్డి, దువ్వూరు దయాకర్‌గౌడ్, వేణుబాలు,మెట్టు విజయకృష్ణారెడ్డి, పూసాల శ్రీదర్, నాగిశెట్టి శ్రీనివాసులు, చెన్నూరు మోహన్‌రెడ్డి, నెల్లూరు పెంచలయ్య,తలుపూరు పాడు బాబు,ఖాదర్‌బాషా, మానికల కృష్ణమూర్తి, జనసేన ఆత్మకూరు నియోజకర్గంనాయకులు నలిశెట్టి శ్రీదర్, భాను,ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# వేలాదిమంది జనం సమక్షంలో తుమ్మలపెంట రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

## జనవాహిని మధ్య భారీ ర్యాలీతో తొమ్మిది కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టిన ఎమ్మెల్యే

## గ్రామగ్రామాన హారతులతో ఎమ్మెల్యే దగుమాటికి స్వాగతం పలికిన మహిళలు



**కావలి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** వరుణుడు కరుణించాడు చల్లని ఆహ్లాదకర వాతావరణంలో వేలాదిమంది జనసందోహం మధ్య పండుగను తలపించేలా తుమ్మలపెంట రోడ్డుకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి నాయకత్వంలో శంకుస్థాపన కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. నిర్లక్ష్యానికి అంతిమయాత్ర అంటూ కావలి పట్టణం నుంచి తుమ్మలపెంట వరకు తొమ్మిది కిలోమీటర్లు జనవాహిని మధ్య భారీ ర్యాలీతో ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి చేపట్టిన పాదయాత్ర ఆదివారం తీవ్రసంచలనం సృష్టించింది. చర్చనీయాంశానికి దారితీసింది. తుమ్మలపెంట రోడ్డుపై ప్రజలు పూలపాన్పువేసి ఎమ్మెల్యేను నడిపించారు. గ్రామగ్రామాన మహిళలు స్వాగతం పలుకుతూ హారతులతో ముంచెత్తారు. దారివెంట తెలుగు తమ్ముళ్లు పూలవర్షం కురిపిస్తూ దగుమాటి జిందాబాద్, చంద్రబాబు జిందాబాద్ అన్న నినాదాలతో హోరెత్తించారు. తుమ్మలపెంటలో రూరల్ మండల గ్రామాల్లోని మహిళలతో శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరింపచేసి ప్రత్యేకతను చాటిచెప్పారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వేలాదిమంది జనంనుద్దేశించి ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసి 29 సంవత్సరాలు పూర్తిచేసుకుని 30వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం జరిగిందన్నారు. అలాంటి రోజున నిర్లక్ష్యానికి గురైన తుమ్మలపెంట రోడ్డు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. కావలి రూరల్ మండలంలో ఈ రోజు పెద్ద పండుగరోజన్నారు. వరుణ దేవుడు రోడ్డు శుభ్రంచేసి ధూళి మనపై పడకుండా స్వాగతం పలకడం మన అదృష్టమన్నారు. గత పదేళ్లుగా ఈ రోడ్డుపై అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. తాను గెలిచిన వెంటనే రోడ్డు పూర్తిచేస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పడం జరిగిందన్నారు. ఈ రోజు మహిళామణులచేత శంకుస్థాపన చేయించడం జరిగిందన్నారు. తుమ్మలపెంట రోడ్డు శంకుస్థాపనకు రావాలని ఇచ్చిన పిలుపుతో నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, సంఘీభావంగా వేలాదిగా తరలివచ్చి పాల్గొనడం జరిగిందన్నారు. రోడ్డు, రవాణా, నీటి సౌకర్యాలు ఉన్న ప్రాంతం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందన్నారు. 2018 సంవత్సరంలో నారా లోకేష్ ఈ గ్రామానికి వచ్చారన్నారు. అప్పుడే రోడ్డువేసేందుకు అనుమతి ఇవ్వడం, నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.

**ప్రజల రక్తాన్ని జలగలా త్రాగిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి :** కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి జలగలా మారి గత ఐదేళ్ల ప్రజల రక్తం త్రాగాడని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి దుయ్యబట్టారు. ఈ రోడ్డు నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి కమీషన్లు అడిగారన్నారు. రోడ్డుకు అవసరమైన గ్రావెల్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టాడన్నారు. కాంట్రాక్టర్లను భయభ్రాంతులకు గురిచేశాడన్నారు. దీంతో వైసిపి పాలనలో మత్స్యకారులు రాకపోకలు సాగించలేక తల్లడిల్లిపోయారన్నారు. ఈ రోడ్డుపై ఎన్నో ప్రమాదాలు జరిగాయన్నారు. వర్షం వస్తే ఈ రోడ్డు ఓ చెరువులా మారుతుందన్నారు. ఇటువంటి పరిస్థితులలో అదే కాంట్రాక్టర్ చేత ప్రస్తుతం ఈ తుమ్మలపెంట రోడ్డు నిర్మాణం చేయిస్తున్నానన్నారు. అక్టోబర్ 2వ తేది గాంధీజయంతి రోజున రాజుపాలెం - ఇస్కపల్లి రోడ్డు ప్రారంభిస్తామని తెలిపారు. దగదర్తి - బుచ్చిరోడ్డు నిర్మాణం కూడా త్వరలో చేపడుతున్నట్లు తెలిపారు. తుమ్మలపెంట రోడ్డు 14.76 కోట్లతో నేషనల్ డెవలప్‌మెంట్ బ్యాంకు నిధులతో ఆర్‌అండ్‌బి ఆధ్వర్యంలో ఈ రోడ్డును నిర్మిస్తున్నానన్నారు. ఈ రోడ్డు నిర్మాణం డిసెంబరు 31వ తేది లోగా పూర్తిచేసి నూతన సంవత్సర వేడుకలు ఈ రోడ్డుపై నిర్వహించుకునేలా చూస్తామన్నారు. నేను లోకల్ అని, ప్రజలతో ఉన్నానని, కావలిని కాపు కాస్తానని ఆయన హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.



**జువ్వలదిన్నె హార్బర్‌ను ప్రారంభించిన ప్రధాని మోడి :** ప్రధాని నరేంద్రమోడి చేతులమీదుగా జువ్వలదిన్నె ఫిష్షింగ్ హార్బర్ ప్రారంభమైందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇక్కడికి వచ్చి హార్బర్‌ను సందర్శిస్తారన్నారు. మత్స్యకారులకు అవసరమైన బోట్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫిష్షింగ్ హార్బర్ వల్ల మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు వస్తాయన్నారు. కావలిని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి కరప్షన్‌గా మార్చారని దుయ్యబట్టారు. తాను కనకపట్నంగా కావలిని మారుస్తానన్నారు. ఫిష్షింగ్ హార్బర్, దామవరం ఎయిర్‌పోర్ట్, రామాయపట్నం పోర్ట్‌తో కావలి పారిశ్రామిక కారిడార్‌గా మారబోతుందన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడి వందరోజులు పూర్తిగాకముందే చంద్రబాబునాయుడు నాయకత్వంలో కావలిలో పరుగులు పెడుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో కావలి డిఎస్పీ వెంకటరమణ, ఆర్అండ్‌బి అధికారులు, కావలి రూరల్‌మండల అధ్యక్షులు ఆవుల రామక్రిష్ణ, ప్రధానకార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పమిడి రవికుమార్ చౌదరి, జిల్లా ఉపాధ్యక్షులు బీద గిరిధర్, పలగాటి శ్రీనివాసులురెడ్డి, టిడిపి కావలి నియోజకవర్గ లీగల్‌సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, టిడిపి జిల్లా రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, పోతుగంటి అలేఖ్య, జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్, కావలి నియోజకవర్గంలోనిఅన్ని మండలాల టిడిపి, బిజెపి, జనసేన పార్టిల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# మండలాన్ని జిల్లాకే తలమానికంగా నిలుపుతా : మంత్రి ఆనం



**మర్రిపాడు, సెప్టెంబర్1ప్రభాతవార్త:** రానున్న పదేళ్ళలో నెల్లూరుజిల్లాకే తలమానికంగా మర్రిపాడు మండలాన్ని తీర్చిదిద్ది అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మర్రిపాడు మండలం కృష్ణాపురంలో 2.65కోట్లతో ప్రాధమిక ఆరోగ్యకేంద్ర భవన నిర్మాణానికి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలసి మంత్రి భూమి పూజ చేశారు. అనంతరం కృష్ణాపురంలో అటవీశాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవంలో భాగంగా మంత్రి , ఎంపి మొక్కలు నాటారు. ఈసందర్భంగా మంత్రి , ఎంపిలకు మెట్టప్రాంతంలో అడుగడుగునా ప్రజానీకం ఆత్మీయ స్వాగతం పలికింది. ఈసందర్భంగా మంత్రి ఆనం విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలోనే బాగా వెనుకబడిన మెట్టప్రాంత మండలమని , రెండు జాతీయ రహదారులతోపాటు మరో నూతన జాతీయ రహదారి, రైల్వే ప్రాజెక్టు, సాగునీటి ప్రాజెక్టులతో మర్రిపాడు మండలం ముఖచిత్రం మారనుందన్నారు. మర్రిపాడు మండలానికి సోమశిల జలాలను అందించి ప్రతి ఎకరాను సస్యశ్యామలం చేస్తామన్నారు. సోమశిల జలాశయం ఆనం సంజీవరెడ్డి హైలెవల్‌కెనాల్ పనులు త్వరలో మొదలుకానున్నాయని, పడమటినాయుడుపల్లి, పొంగూరు రిజర్వాయర్లను పూర్తిచేసి చెరువులకు నీటిని అందించి మర్రిపాడు మండలానికి కూడా సాగునీరు, తాగునీరు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం సోమశిల జలాశయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, దీంతో సోమశిల భద్రతకే ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండునెలల్లోనే సోమశిల జలాశయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించి సోమశిల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారన్నారు. దీంతో ఆఫ్రాన్‌మొదలయ్యాయన్నారు. రానున్న ఐదేళ్ళలో ఆత్మకూరు నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులను మొదలుపెట్టి పూర్తి చేయనున్నామన్నారు. మర్రిపాడు మండలం కృష్ణాపురంలో ఆసుపత్రి నిర్మాణంతో మెట్టప్రాంత వాసులకు మెరుగైన వైద్యసేవలు లభిస్తాయన్నారు. విశాలమైన ఆసుపత్రి నిర్మాణంతోపాటు భవిష్యత్తులో వైద్యులు, సిబ్బంది నివాసాల కోసం మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. భవిష్యత్ తరాల అభివృద్ధికోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచే బాధ్యతను తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. అన్ని పాఠశాలలు, ప్రనభుత్వ కార్యాలయాల్లో అధికారులు మొక్కలు నాటాలన్నారు. గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పను ల్లో స్థానిక నాయకులు, ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ఆత్మకూరు కు ఆనం ప్రాతినిధ్యం వ హించడం ఈప్రాంత ప్రజల అదృష్టం, వేమిరెడ్డి పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడులూ సీనియర్ నాయకులు, అనుభవజ్ఞులైన ఆనం రామనారాయణరెడ్డి మంత్రిగా ఆత్మకూరు ఎమ్మెల్యేగా ఉండడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. బాగా వెనుకబడిన మండలం మర్రిపాడు మండలమని, ఇక్కడ అభివృద్ధి జరగాల్సిన అవసరంఎంతైనా ఉందన్నారు. ఈప్రాంతంలో తాగు,సాగునీటి సమస్య పరిష్కారంపై ప్రధానంగా దృష్టిసారించామన్నారు.



 తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైద్యరంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఆర్ధిక ఇబ్బందులున్నప్పటికీ 500కోట్ల రూపాయల నిధులు విడుదుల చేయడం పట్ల సిఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సుమారు 25వేల మందికి ఈ ఆసుపత్రి ద్వారా వైద్యసేవలు అభించనున్నాయన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌డిఒ మధులత, జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, డిఎఫ్ఓ చంద్రశేఖర్ , టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పుట్టం బ్రహ్మానందరెడ్డి, ఆత్మకూరు డియస్పీ కె.వేణుగోపాల్, సిఐ జి. గంగాధర్‌రావ్, తహసిల్దార్ స్వప్న, ఎంపిడిఒ పి.నాగమణి, ఎస్ఐ వి.శ్రీనివాసరావ్, మండల టిడిపి కన్వీనర్ జనార్ధన్‌నాయుడు, మండల నాయకులు పుట్టం శ్రీనివాసులురెడ్డి, శాఖమూరి నారాయణ, శేషం హజరత్‌బాబు ,బి.సురేంద్రరెడ్డి, వి.సుబ్బారెడ్డి, తిరుపతినాయుడు, యు.పెంచలరెడ్డి, కె.శ్రీనివాసులునాయుడు, ఆత్మకూరు నియోజకవర్గ నాయకులు టి.గిరినాయుడు, కె.రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**కలువాయి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని రాష్ట్ర డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు వనమహోత్సవంలో భాగంగా జనసేన నాయకులు కార్యకర్తలు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని వెంకటగిరి నియోజకవర్గం జనసేననాయకులు గూడూరు వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రమైన కలువాయిలో ఆదివారం పవన్ కళ్యాణ్ ముందస్తు జన్మదిన వేడుకలను జనసేన నాయకులు నిర్వహించారు.ఈ సందర్భంగా బస్టాండ్ కూడలి నందు కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీరాం వెంకటపతి, సుంకు రామకృష్ణా, చిన్నా,రాజేష్,కార్తిక్, మనోహర్,తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన ద్విచక్ర వాహనదారుడు



గుడ్లూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త 16వనెంబర్ జాతీయ రహదారి ఏలూరుపాడు ఓవర్ బ్రిడ్జి మీద కావలి నుండి కందుకూరు పోతున్న ఆర్టీసీ బస్సును అతి వేగంతో ద్విచక్రవాహనంతో వెనుక నుంచి ఢీ కొట్టాడు. మోటారు సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇతర వివరాలు ఇంకా తెలియరావాల్సి ఉంది. దగ్గర్లో ఉన్న గ్రామస్తులు 108 వాహనానికి ఫోన్ చేసి కావలి ఏరియా ఆసుపత్రికి తరలించారు. సదరు వ్యక్తి వివరాలు ఇంకా తెలియరాలేదని గుడ్లూరు పోలీసులు తెలిపారు.

## గ్రంధాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం



ఉలవపాడు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త ఉలవపాడు గ్రంధాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం గ్రంధపాలకుడు దాసరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నీతి కథలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు మొదలగు పుస్తకాలు చదవడం జరిగింది. మొత్తం 7 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా డిపాజిట్ సెంటర్- చాకిచర్లలో చదవడం మాకిష్టం కార్యక్రమం బుక్‌డిపాజిట్ సెంటర్ లైబ్రేరియన్ రాణిమ్మ ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది.

## కరేడు ర్యాంపు వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి



ఉలవపాడు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త శనివారం అర్ధరాత్రి 12గంటల సమయంలో కరేడు ర్యాంపు వద్ద జాతీయ రహదారి వద్ద ఒక యువకుడు వయస్సు సుమారు 35 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు ఉండవచ్చని, రోడ్డు దాటుతూ ఉండగా యువకుడిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని, మృతుడి వివరాలు తెలియరాలేదని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అంకమ్మ తెలిపారు.

## నేడు మిగిలన పెన్షన్ల పంపిణి

**కోవూరు సెప్టెంబర్ 1( పభాతవార్త** కోవూరు మండలంలో శనివారం 96 శాతం పెన్షన్లు పంపిణి పూర్తి చేయడం జరిగిందని ఎంపిడిఒ శ్రీహరి తెలిపారు. ఈమేరకు ఆయన మాట్లాడుతు మిగిలిన పెన్షన్లు కూడా సోమవారం ఇంటింటికి వెళ్ళి సచివాలయ ఉద్యోగులు వైద్య ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి పెన్షన్ దారుడు ఇంటి వద్దనే ఉండాలని ఆయన పేర్కొన్నారు.

## వెంకటేశ్వరపురం బ్రిడ్జిపైన రాకపోకలు ప్రారంభం



కోవూరు సెప్టెంబర్ 1 ప్రభాతవార్త స్దానిక వెంకటేశ్వర పురం ప్లైఓవర్ బిడ్జి మరమ్మత్తులకు గురై నేటికి 49 రోజులు పూర్తి అయింది. ఈ మేరకు సంబందిత రైల్వే శాఖ అధికారుల పర్యవేక్షణలో నాణ్యతా ప్రమాణాలతో ఎట్టికేలకు ఈ బ్రిడ్జికి మరమ్మత్తులు పూర్తి చేశారు. గత 49 రోజులుగా బుచ్చి వైపు నుండి నెల్లూరుకి వైపు వస్తున్న వాహనాలు కోవూరు మీదుగా ప్రయాణించేలా పోలీసుల అధికారులు చర్యలు చేపట్టారు. ఈ నేపద్యంలో ఆదివారం వెంకటేశ్వరపురం బ్రిడ్జిపై ట్రాపిక్ వదలదడంతో వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్సైగా సుల్తాన్ భాష



విడవలూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా పని చేస్తున్న ఎస్ కే సుల్తాన్ బాషా కు ఐజి ఉత్తర్వుల మేరకు ఎస్పీ ఆదేశాలతో ఎస్సైగా పదోన్నత పొందిన సందర్భంగా ఆయనకు స్థానిక ఎస్సై సాయి ప్రసాద్ ఆదివారం సాలవాలతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా సుల్తాన్ బాషా ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ నెల్లూరు ఎస్బిఐ నుండి విడవలూరుకు ఏఎస్సైగా రావడం ఎస్సై ఎస్పీ ఆఫీసుకు వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు శ్రీనివాసులు, మధు, కానిస్టేబుళ్లు చెన్న కేశవులు, చిన్న పెంచలయ్య, హెల్పర్ సలబోతు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తోనే అభివృద్ధి : శ్రీనాథ్



విడవలూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : కోవూరు నియోజకవర్గ ఎన్నడులేని విధంగా అభివృద్ధి పదంలో ప్రశాంతంగా కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సుదీర్ఘ పరిపాలన జరుగుతుందని విడవలూరు మండల జనసేన అధ్యక్షులు కమతం శ్రీనాథ్ యాదవ్ ఆదివారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలో కూటమితో ఎన్నికలలో ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో చెప్పిన విధంగా పథకాలకు స్వీకార చుట్టడం జరుగుతుందన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు సోమవారం ఘనంగా జరుగుతాయి మండల కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నేడు లింగసముద్రంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు



**లింగసముద్రం(కందుకూరు) సెప్టెంబర్ 1, ప్రభాతవార్త** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన లింగసముద్రంలో వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు పిచ్చపాటి తిరుపతిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10గంటలకు లింగసముద్రంలోని కోటయ్య సమాధి వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరుగుతుందని, అనంతరం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని మండలంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, రాజశేఖర్‌రెడ్డి అభిమానులు, సర్పంచ్‌లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు.

## లింగసముద్రం ఎస్సై మహమ్మద్ సుభానిని మర్యాదపూర్వకంగా కలిసిన వేముల గోపాలరావు



లింగసముద్రం(కందుకూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త లింగసముద్రం ఎస్సైగా నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఎస్‌కే మహమ్మద్ సుభానిని ఆదివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సైను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నారిబోయిన నారాయణ, సుధాకర్, రవీంద్ర, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



విడవలూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : మండల కేంద్రం జెడ్పి హై స్కూల్ లో ఉచిత కంటి వైద్య శిబిరం దేవళ్ల శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఈ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం నుంచి 175 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 20 మంది సర్జరీ చేయించుకోవడం కోసం గుర్తించామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సతీష్ కుమార్, సిబ్బంది భార్గవి, నాగేశ్వరరావు, పి ఆర్ ఓ శ్రీనివాసులు, రెడ్ క్రాస్ సిబ్బంది బొమ్మిశెట్టి శ్రీనివాసులు, టెక్నీషియల్ ప్రసాద్, ఆర్‌ఎంపీ డాక్టర్ నేరెళ్ల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలింపు



విడవలూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : మండలం చౌక చర్ల పంచాయతీ సమీపంలోని పైడేరు వాగులో కొందరు అక్రమార్కులు అక్కడినుండి మట్టి తరలిస్తున్నారు. స్థానికులు సమాచారం అధికారులకు తెలపడంతో రెవెన్యూ అధికారులు హుటా హుటిగా సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా అక్రమార్కులు అక్కడనుండి జారుకున్నారు

## సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు



**బుచ్చి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం అర్బన్ పోలీస్‌స్టేషన్ నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులురెడ్డిని జనసేన పార్టీ మండలాధ్యక్షులు మాదవ్, కె.ప్రసాద్, సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. సెప్టెంబర్ 2 న జరగబోయే ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొనవలసిందిగా వారు సిఐని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాదవ్ మాట్లాడుతు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో మండల అధికారులు, కూటమి నాయకులు, జనసైనికులు, పెద్దఎత్తున పాల్గోనాలని వారు పిలుపునిచ్చారు. మొక్కలు నాటే కార్యక్రమం ఆసుపత్రి రోగులకు పండ్లు పంపీణి, విద్యార్థులకు స్వీట్స్ పంపీణి, పేదలకు అన్నదానం, బైకు ర్యాలీ, నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఉపాధ్యాక్షులు ప్రసాద్, సురేష్, బిట్రసాయి, అభి, సాయి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి : ఎపిటిఎఫ్



**ఆత్మకూరు, సెప్టెంబర్1ప్రభాతవార్త :** ఉద్యోగ, ఉపాధ్యాయులకు సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్‌లు ఆమోదయోగం కాదని ఉద్యోగుల నుండి ఎటువంటి కాంట్రిబ్యూషన్ లేని పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎపిటిఎఫ్ నెల్లూరు జిల్లా శాఖ అధ్యక్షుడు అల్లంపాటి సురేంద్రరెడ్డి డిమాండ్ చేశారు. ఎపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆదివారం ఆత్మకూరులోని బిఎస్‌ఆర్‌సెంటర్‌లో సెప్టెంబర్1 సిపిఎస్ అమలు రోజును విద్రోహదినంగా పాటిస్తూ ఎపిటిఎఫ్ ఆత్మకూరు డివిజన్ శాఖ ఆధ్వర్యంలో నల్లరిబ్బన్‌లతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సురేంద్రరెడ్డి మాట్లాడుతూ పెన్షన్ అనేది బిక్షకాదు ఉద్యోగి హక్కు అని సాక్షాత్తు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బలవంతంగా అమలు చేస్తున్న సిపిఎస్ విధానం ఉద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. దశాబ్దాల పాటు ప్రభుత్వాలకు ప్రనజలకు మధ్య వారధిగా ఉండి సేవచేసి పదవీ విరమణ అనంతరం సామాజిక, ఆర్థిక, భద్రత కలిగించే విధంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉండాలని , జీవితాలను చిద్రం చేసే విధంగా నిర్ణయాలు ఉండకూడదన్నారు. దాదాపు 20సంవత్సరాల పోరాటాల తర్వాత ప్రభుత్వాలు కొంతమేర దిగివచ్చి జిపిఎస్, యుపిఎస్ పేర్లతో మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాయని ఇవి ఎంతమాత్రం ఉద్యోగులకు ఆమోదయోగ్యం కాదన్నారు. ఎపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఆర్.వెంకటేశ్వర్లురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా 117జిఒ ను వెంటనే రద్దుచేయాలని , ఖాళీగా ఉన్న వేలుపాధ్యాయ పోస్టులను భర్తీచేసి ప్రాధమిక విద్యారంగాన్ని కాపాడాలన్నారు. ఈకార్యక్రమంలో ఎపిటిఎఫ్ జిల్లా బాధ్యులు ఆర్.రామసుబ్బారెడ్డి, సిహెచ్‌మల్లిఖార్జునరెడ్డి, ఎస్.కె.సందానీబాషా, కె.పెంచలయ్య, పి.మల్లిఖార్జునరావ్, జి.ప్రసాద్‌రెడ్డి, ఎం.శ్రీనివాసులురెడ్డి, జి.రామిరెడ్డి, ఎ.వెంగయ్య, వై.రమణారెడ్డి, వై.జి.శివరామిరెడ్డి, ఎస్.శివరామిరెడ్డి, టి.సురేష్, ఎం.రత్నారెడ్డి, వై.హరికృష్ణ, నారాయణ, ఎపివెంకటరెడ్డి, అయ్యన్న , శ్రీహటి, మోహన్‌రెడ్డి, పి.మాల్యాద్రిరెడ్డి, కృష్ణారెడ్డి, దయాకర్, పి.సి.పెంచలయ్య, నరసారెడ్డి, రాఘవరెడ్డి, మదార్, రవి, తిరుపతిరెడ్డి, ప్రభుదాస్, ప్రభుకుమార్, రహీం, రహిమాన్, విజయ్‌కుమార్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు



**నెల్లూరు, సెప్టెంబరు1 ప్రభాతవార్త-విద్య** త్రైత సిద్ధాంత ప్రబోద సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నెల్లూరు కమిటి ఆధ్వర్యంలో నగరంలో శ్రీకృష్ణుని ఊరు ఎరిగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సురమౌళి, పెంచల నరసయ్యలుమాట్లాడుతు గత కొది రోజులుగా తమ కమిటి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించటం జరిగిందన్నారు. ఏడు రోజులుగా శ్రీకృష్ణుని ప్రతినమి ప్రతిష్టించి నిత్యం దూపదీప నైవేద్యాలతో నిత్య దీపాలంకరణలో, గీతా పఠన కార్యక్రమాలతో ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగిందన్నారు. నేడు ఆదివారం శ్రీకృష్ణుని పుర ఊరేగింపును నిర్వహించటంతో వేడుకలను ముగిసాయన్నారు. ఇన్ని రోజులు ఈ వేడుకలు ఘనంగా జరిగేందుకు తమనకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉరేగింపులో పాల్గొన్న భక్తులకు తీర్ద ప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, హరి, వేణు, రత్నమాచారి, ప్రసాద్, నరసింహ పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో సంబరాలు



**ఇందుకూరుపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఆదివారానికి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇందుకూరుపేట మండలం మైపాడు గ్రామంలో ముదిరాజ్ మహాసభ నెల్లూరు జిల్లా అధ్యక్షులు గంపల అనిల్ ఆధ్వర్యంలో టీడీపీ నేతలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కనకట్ల రఘురాం ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమర్ధవంతమైన నాయకత్వ పటిమగల వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. గడిచిన 29 సంవత్సరాలల్లో ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడిగా రాష్ట్ర ప్రజలకు ఎన్నో సేవలు అందించిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. బహుజనుల సంక్షేమం కోసం పాటుపడిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చంద్రబాబునాయుడు మిగిలిపోయారన్నారు. చంద్రబాబునాయుడుపై నమ్మకంతోనే 164 సీట్లతో మళ్లీ టీడీపీ పార్టీని రాష్ట్ర ప్రజలు గెలిపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి గంపల రఘురామయ్య, ముదిరాజ్ మహాసభ సభ్యులు తుమ్మాల విజయ్‌కుమార్, తుమ్మల సురేష్, తోకల మురళి, కంటు సాయిరాం, గద్దేటి తిరుపాల్, కొర్ణ సుబ్రహ్మణ్యం, గంపల సుమన్, గంపల మధు, సంగం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుడ్లూరులో వైఎస్సార్ వర్ధంతి

**గుడ్లూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త** సోమవారం గుడ్లూరులో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను నిర్వహించనున్నట్లు ఆ పార్టీ కార్యాలయం నుంచి ప్రకటన విడదలైంది. స్థానిక పోలీసు స్టేషన్ ఎదురుగా గల డాక్టర్ వైఎస్సార్ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. అనంతరం అన్నదాన కార్యక్రమం జరుగుతంది. కావున ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల్లోని సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరుతున్నారు.

## ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దపవని టీడీపీ నాయకులు

లింగసముద్రం(కందుకూరు), సెప్టెంబర్ 1, ప్రభాతవార్త రెండు రోజుల క్రితం లింగస ముద్రం ఎస్సైగా నూతన బాధ్యతలు చేప ట్టిన షేక్ మహమ్మద్ సుభానిని ఆదివారం పెద్దపవని టీడీపీ నాయకులు పలువురు మ ర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై సుభానిని శాలువాతో సత్కరించి శుభా కాంక్షలు తెలియజేశారు. ఎస్సైను కలిసిన వారిలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు గొర్రిపాటి సాంబయ్య, షేక్ రఫీ, షేక్ కరిముల్లా, సత్తనపల్లి కొండలరావు, బొప్పూరు సిద్దయ్య, జనసేన నాయకులు కోటిపల్లి దినేష్ బాబు, ముత్యాలపాడు పార్టీ నాయకులు కంకణాల సుబ్బులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో విధానంతో గణేష్ ఉత్సవాల అనుమతులు



**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త** వినాయక ఉత్సవాలకు సంబంధించిన అన్ని రకాల అనుమతులను మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి సింగిల్ విండో విధానంతో సులభతరం చేసిందని జిల్లా ఎస్పి కృష్ణకాంత్ తెలిపారు. ప్రజలు అగ్ని మాపక శాఖ, పురపాలక శాఖ, విద్యుత్, పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర పత్రం తీసుకోవాల్సి ఉండేదని, దీనికోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగవల్సి వచ్చేదని, ప్రజల వెసులుబాటు కొరకు ప్రభుత్వం ఈ సింగిల్ విండో క్లియరెన్స్ విధానం రూపొందించిందని తెలిపారు. జిల్లాలో గణేష్ ఉత్సవాలను నిర్వహించదలచినవారు ఈ సింగిల్ విండో విధానంలో 7995095800 అనే వాట్సాప్ నంబర్ ద్వారా కానీ హెచ్‌టిటిపిఎస్ '://గణేష్‌ఉత్సవ్.నెట్ అనే వెబ్ సైట్‌లో వివరాలను పూర్తి చేసి, మీ సేవలో చలాన రుసుం చెల్లించి, అనుమతులు పొందాలని వివరించారు. అనుమతులను, క్యూఆర్ కోడ్‌ను లేమినేషను చేసి, ఉత్సవాలను నిర్వహించే పందిరిలో తనిఖీలకు వచ్చే అధికారులకు అందుబాటులో ఉంచాలన్నారు. వెబ్‌సైట్‌లోకి వెళ్లి గణేష్ మండపం ఏర్పాటు చేయదలచిన కమిటి సభ్యుల వివరాలు, మండపం ఏర్పాటు చేయు ప్రదేశం, ఏ పోలీసు స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ట ఏ రోజు జరుగుతుంది, నిమజ్జనం ఎక్కడ ఏ సమయంలో చేస్తారు, ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు సంబంధిత పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకి వెళ్తుందని, ఆయన ఆధ్వర్యంలో పురపాలక శాఖ, అగ్ని మాపక శాఖ, విద్యుత్ శాఖల యొక్క సిబ్బంది ఒక బృందంగా ఏర్పడి మండపం ఏర్పాటు చేయు ప్రదేశంను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సానుకూలంగా ఉంటే క్యూఆర్ కోడ్‌తో కూడిన నిరభ్యంతర పత్రం జారీ చేస్తారు. అనంతరం ఎస్‌హెచ్‌ఓ వాటిని పరిశీలించి వెంటనే నిరభ్యంతర పత్రమును జారీ చేస్తారని తెలిపారు. డౌన్‌లోడ్ చేసుకున్న నో అబ్జక్షన్ సర్టిఫికేటు పాటించాల్సిన నిబంధనలతో కూడిన క్యూఆర్ కోడ్‌ను లేమినేషన్ చేసి, ఉత్సవ మండపంలో తనిఖీలు చేపట్టేందుకు వచ్చే అధికారులకు అందుబాటులో ఉంచాలని సూచించారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఏపిటిఎఫ్ నిరసన



**పొదలకూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** ప్రభుత్వ ఉద్యోగస్తులకు ప్రస్తుతం అమలవుతున్న కొత్త పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆ శాఖ జిల్లా అధ్యక్షులు దశరథరామయ్య మాట్లాడుతూ సెప్టెంబరు ఒకటో తేది ప్రభుత్వ ఉద్యోగస్తుల జీవితాల్లో చీకటి రోజన్నారు. సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ పెన్షన్ విధానాలను రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించే వరకు ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేస్తామని హెచ్చరించారు. పెన్షన్ అనేది ఉద్యోగులకు వేసే భిక్ష కాదని, అది ఉద్యోగుల హక్కు అన్నారు. అనంతరం ఆ శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి హజరత్తయ్య మాట్లాడుతూ జిఓ నెంబర్ 117ను వెంటనే రద్దు చేయాలన్నారు. అలాగే ఎంటిఎస్ టీచర్లను క్రమబద్ధికరించాలన్నారు. పెన్షన్ విధానాలు పట్ల ఒక్కో ప్రభుత్వం కొత్త కొత్త పేర్లు పెట్టి ఉద్యోగస్తుల జీవితాలతో ఆటలాడడం సరికాదన్నారు. అలాగే ఐఆర్‌ను వెంటనే అమలు చేయడంతో పాటు పిఆర్సీ కమిటీను నియమించాలన్నారు. ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త, పెన్షన్ విధానాలను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాలను అమలు చేయకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్దన రావు, సుభాన్, హజరత్, సుబ్బయ్య, నౌరాజ్, పొదలకూరు, చేజర్ల, కలువాయి, రావూరు మండలాల ఏపిటిఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నైతికతే నిజమైన స్వేచ్ఛ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన జమాతె ఇస్లామి హింద్



**కావలి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** సమాజంలో జరిగే అనైతిక, అసాంఘిక, అశ్లీల, అరాచక, అ శాంతి పనులకు వ్యతిరేకంగా నైతికతే నిజమైన స్వేచ్ఛ అనే నినాదంతో జామతె ఇస్లామి హింద్ పయనిస్తుందని కావలిశాఖ ముస్లిం మహిళ నేతలు తెలిపారు. కావలి రైల్వేరోడ్డులోని జర్నలి స్ట్ క్లబ్బులో జమాతె ఇస్లామి హింద్ కావలి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మీడియ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కావలి శాఖ కన్వీనర్ ఫాతిమా మహ్మద్ మాట్లాడారు. సెప్టెంబర్ 1వ తేది నుండి 30వ తేది వరకు కావలి ప్రాంతంలో ఒక ఉద్యమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అనైతిక, అసాంఘిక, అశ్లీల, అరాచక పనులను వ్యతిరేకిస్తూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ప్రజలకు, సమాజానికి తెలియచేయడమే నైతికత నిజమైన స్వేచ్ఛ అన్నారు. ఈ ఉద్యమం కుల, మత, భాష, లింగ, వర్గం బేధం లేకుండా అందరికి ఈ సందేశాన్ని అవగాహన కార్యక్ర మాల ద్వారా తెలియచేస్తామన్నారు. విద్యార్థిని, విద్యార్థులతో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. విద్యా వేత్తలతో సమావేశాలు, స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్, డోర్‌టుడోర్ కార్యక్రమాలు, కరపత్రాలు పంపిణి పోస్టర్లు అంటించి తద్వారా ప్రజలను చైతన్యవంతం చేస్తామన్నారు. అలాగే మహిళలపై జరుగుతున్న సంఘటనలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని ప్రభుత్వాలు ఎన్నిచట్టాలు తెచ్చినా కఠిన శిక్షలు లేకపోవడంతో ఈ ఘటనలు పునరావృత్తం అవుతున్నాయన్నారు. ప్రభుత్వాలు కఠినమైన శిక్షలు అమలుచేస్తేనే అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించవచ్చునన్నారు. ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకే మా సంస్థ ద్వారా చేసే ఈ కార్యక్రమానికి మహిళామణులు, స్వచ్ఛంద సంస్థలు, మహిళాసంఘాలు కలసివచ్చి సహకారం అందించాలన్నారు. ఈ సమావేశంలో జమాతేఇస్లామిహింద్ కావలి కార్యవర్గ సభ్యులు బుష్ర, నూర్జహాన్, షాహిన, హబీబ, ఇస్మత్, సుమయ్య, షకిల తదితరులు పాల్గొన్నారు.

## కమ్మపాలెంలో వైభవంగ పోలేరమ్మ పొంగళ్ళు



**జలదంకి, సెప్టంబర్1, ప్రభాతవార్త:** కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగ విరాజి ల్లుతు, నిత్యపూజలతో అల రాలుతున్న గ్రమ దేవత పోలేరమ్మ పొంగళ్ళు ఆదివారం జలదంకి పం చాయతి పరిధిలోని కమ్మపాళెంలో వైభవంగ నిర్వహించారు. నిర్వహణా కమిటి పకడ్బంది ఏర్పాట్ల నడుమ సాంప్రదాయ బద్ధంగ సాగిన అమ్మ వారి వేడుకతో గ్రామం ఆద్యాత్మిక శోభ సంతరించుకుంది. ఉదయం నుంచే మొక్కవోని భక్తి ప్రపత్తులతో గ్రామస్తులు తమ, తమ ఇళ్ళలో నియమ నిష్టలు పాటించి గ్రామ పడమర దిక్కులో వేంచేసివున్న గుడివద్దకు నైవేద్యాలు తలలపై దాల్చి కది లారు. మంగళవాయిద్యాలు, డప్పు శబ్దాలు, బాణాసంచాపేలుళ్ళమద్య మాతా పోలేరమ్మ అంటు జయ, జయ ద్వానాలు మిన్నంటిన వేళ గణాచారుల పూనకాలతో ఊగుతుంటే భక్తిభావం అట్టే ఉట్టిపడింది. గుడిచుట్టు మూడుసార్లు ప్రదక్షణచేసిన అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. పూజారుల కర్పూర హారతులు ఇచ్చినవేళ మంగళా హారతి అందుకొ మామాతవే అంటు కమిటి సభ్యుడు గోసు ప్రసాద్ ఆలపించిన భక్తిరస గీతంతో పులకింపజేసింది. కాయా కర్పూరం సమర్పించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. మద్యాహ్నంవేళ బారీ అన్నదానం చేశారు గ్రామస్తులే కాకుండ మండలంలోని పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నా రు. సాయంత్రం పోతురాజుకు ప్రత్యేక పూజలు చేసి నిర్వహించిన గ్రామోత్స వం కన్నులపండుగగ సాగింది.

## వేళాంగిణి మాత జన్మదినోత్సవాలను విజయవంతం చేయండి



**నెల్లూరు, సెప్టెంబరు1 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు జిల్లా కొత్తకూడూరు సముద్ర తీ రాన వెలసియున్న వేళాంగిణిమాత జన్మ దిన మహోత్స వాలను అందరూ పాల్గొని విజయవంతం చేయ్యాలని బిషప్ ఎండి ప్రకాశం కోరారు. ఆదివారం నగరంలోని స్ధానిక సంతపేటలోని సెంట్ క్యాడ్రల్ చర్చిలో విలేకరుల సమావేశం నిర్వహించా రు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ఈనెల 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు నిర్వహించటం జరు గుతుందన్నారు. ఈ వేడుకల్లో భాగంగా 7వ తేదీ ఉదయం ఆరాధన స్వస్ధత ప్రార్ధనలతోపాటూ దివ్య బలిపూజ ఉంటుందన్నారు. 8వ తేదీన వేళాంగిణి మాత జన్మదినం సందర్భంగా వివిధ కార్యక్రమాలు ఉం టాయని ఆయన తెలిపారు. భక్తుల సౌకర్యార్ధం అనవసరమైన అన్నీ చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. అనంతరం ఉత్స వాలకు సంబందించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫాధర్ లూకాస్‌రాజ్, వైడి. హృదయరాజ్, ఫాదర్‌సావియో, పాపారావు, లాయిస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి కోన కాలువను శుభ్రం చేస్తున్న మన ట్రస్ట్ ప్రతినిధులు



**ఉదయగిరి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త** : ఉదయగిరి దుర్గంప్రాంతం లోని కోన కాలువ మరమ్మతులకు నోచుకోక కాలువ మొత్తం పూడిపోయి నీరు సక్రమంగా రావడం లేదంటూ ఆ ప్రాంత ప్రజలు సుమారు మూడు కిలోమీటర్ల దూరం వెళ్లి బిందెలతో నీరు తెచ్చుకుంటున్నారు. ఈ సమస్య ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ సమస్య పై స్పందించిన ఆయన సూచనల మేరకు టిడిపి రాష్ట్ర కార్యద్శి మన్నేటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కోన కాలువను శుభ్రం చేశారు. కాలవలో పేరుకుపోయిన చెత్తాచెదరని ఎత్తివేసి, కాలువను బ్లీచింగ్ వేసి శుభ్రపరిచి నీరు అందించారు. పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలకు సేవా దృక్పథంతో సేవ చేస్తూ ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటున్న మన్నేటి వెంకటరెడ్డిని స్థానిక ప్రజలు అభినందించారు. ఇలాగే ముందు ముందు రోజులలో మంచి ఉన్నతమైన సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవ చేస్తూ ఉన్నతమైన స్థానానికి ఎదగాలని ఈ సందర్బంగా వారు కోరారు. ద్వారా ఉదయగిరి పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గూడురు వెంకటేశ్వరరావు, మాబుసా, హర్షద్, రామయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీతారామపురం టిడిపి నేతల సంబరాలు



**సీతారామపురం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** దేశరాజకీయాలలో చక్రం తిప్పి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మార్చిన నిరం తరం కృషి వలుడు ముఖ్యమంత్రి చంద్ర బా బునాయుడని సీతారామపురం మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్ అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కా ర్యాలయంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం 29 సంవత్స రాలు ముగించుకొని ఆదివారం 30 వ సంవత్స రంలో అడుగుపెడుతున్న సందర్భంగా సంబరాలు నిర్వహించారు. కేకున్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిడుగు రమేష్ మాట్లాడుతు పదవుల కోసం రికార్డుల కోసం తాపత్రేయ పడకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగించిన ప్రజానేత నారా చంద్రబా బునాయుడ అని కొనియాడారు. సృజనాత్మకత నిర్ణయాలతో జన్మభూమి వంటి కార్యక్రమాలతో ముందు తరాలకు ఆదర్శంగా చంద్రబాబునాయుడు నిలిచారని అన్నారు. పేద మద్య తరగతి వారు సమాజంలో ఉన్నత స్దితిలో నిలువాలని దృక్పదంతో అందుకు అణుగుణంగా ఇంజనీరింగ్ విద్యను తీసుకొని రావడమే కాక హైటెక్ సిటి వంటి సంస్దలను స్దాపించి యువతకు మార్గ నిర్దేశకులుగా నిలిచారని కొనియా డారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి కలివెల జ్యోతి, టిడిపి సీనియర్‌నాయకులు గాజులపల్లి చంద్రారెడ్డి, సర్పంచ్‌లు మద్దినేని ఆదెయ్య, తోకల రామచంద్రయ్య, ముత్తూరు వెంకటసుబ్బయ్య, నాయకులు సోమనబోయిన రాజశేఖర్, ఎడమ ప్రవీణ్, నేలటూరు జాషువా, రఘురామయ్య, ఆలూరు శ్రీను, భూమయ్య గారి శ్రీనివాసులు, డాక్టర్ ఖాజామొహుద్దీన్, సింగాల రమణయ్య, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త** ప్రమాదవశాత్తు రైలు ఢీకొనడంతో గుర్తు తెలియని సుమారు 30 నుండి 35 ఏళ్ల మద్య వయసు కలిగిన వ్యక్తి మృతి చెందిన సంఘటన స్థానిక నెల్లూరు సౌత్ రైల్వే స్టేషన్ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. మృతుడు తెలుపు రంగు షర్టు, గ్రే కలర్ లోయర్ ధరించి ఉన్నాడు. కుడి చేతిపై భవాని అని ఇంగ్లీషులో రాయబడి ఉంది. ప్రమాద విషయం తెలుసుకున్న రైల్వే ఎస్ఐ జి. మాలకొండయ్య సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

## మొక్కలు నాటండి : పర్యావరణాన్ని పరిరక్షించండి



**వింజమూరు, సెప్టెంబర్1ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ విధిగా మొ క్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగ స్వాములు కావాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో వన మహోత్స వ కార్యక్రమం ఉద్యమంలా సాగింది. తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. అనంతరం ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ ముందస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమె మ్మెల్యే మాట్లాడుతూ ఆనాడు రాష్ట్రం అరాచక పాలన కొనసాగుతున్న నేపథ్యంలో ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చంద్రబాబునాయుడుకు మాట ఇచ్చిన విధంగా నే కూటమిగా ఎన్నికలకు వెళ్ళి అరాచకపాలనకు చరమగీతం పాడారన్నారు. పవర్‌స్టార్ రియల్‌హీరో అని కొనియాడారు. రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ల సారధ్యంలో వేగంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కాశీరావ్, మండల జనసేన అధ్యక్షుడు బండారు సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్‌సొసైటీ మాజీ చైర్మెన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు జూపల్లి రాజారావ్, వనిపెంట సుబ్బారెడ్డి, వసంతరావ్, వెలుగోటి సురేష్, అజయ్ శ్రీనివాసరావ్, గవ్వల వెంకి తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో మెలగాలి



**వింజమూరు, సెప్టెంబర్1ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్‌రైట్స్ ఫోరం ప్రతి నిధులు నీతి, నిజాయితీ, నిబద్ధత , క్రమ శిక్షణతో మెలుగుతూ సంస్థ సేవలను ప్రజ లకు అందించాలని ఫోరం వ్యవస్థాపక అధ్య క్షుడు , రాష్ట్ర కార్యదర్శి కుదారి తిరుపాలు పేర్కొన్నారు. ఆదివారం వింజమూరులో కన్స్యూమర్ రైట్స్ ఫోరం ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు విష యాలను చరి ్చంచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కన్స్యూమర్ రైట్స్ ప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా ఉండాలని, వారి పరిధిలో వినియోగదారులు ఎక్కడ నష్టపోయినా, ఇబ్బంది పడినా వారికి అండగా ఉంటూ చట్టపరంగా న్యాయం సమకూర్చే విధంగా ప్రయత్నించాలన్నారు. అవినీతి, అధర్మం, అసత్యాలకు పాల్పడరాదన్నారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలన్నారు. సమాజంలోని సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు వెళ్ళాలన్నారు. మనమున్నామనే నమ్మకంతో ముందుకుసాగాలన్నారు. అనంతరం ఐడికార్డులను అందజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్, నెల్లూరుజిల్లా వైస్‌చైర్మెన్ చేబ్రోలు వసంతకుమార్, వింజమూరు వర్కింగ్ ప్రెసిడెంట్ కురుగొండ్ల శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెంచయ్య, మీడియా మెంబర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ బవిరిశెట్టి ప్రత్యేక పూజలు



**వింజమూరు, సెప్టెంబర్1ప్రభాతవార్త:** వింజమూరులోని అయ్యప్పస్వామి ఆలయంలో ప్రముఖ ఆడిటర్ బవిరిశెట్టి జ్ఞానేశ్వర్ - ప్రతిమ దంపతులు, కుమార్తె దర్శికలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ వింజమూరులోని అయ్య ప్ప స్వామి ఆలయం ప్రత్యేకమైందని, ఈ ఆలయ పరిధిలో కమిటీ మెంబర్లు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకరమన్నారు. ఆలయ నిర్మాణంలో వారు చేసిన కృషి మరువలేనిదన్నారు. తాను ఈప్రాంత వాసిగా ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో చేబ్రోలు వసంతకుమార్, జూపల్లి రాజారావ్, వెలుగోటి కృష్ణ, ఆలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సిఐని కలిసిన ఎస్సీ సెల్ నాయకులు



**వింజమూరు, సెప్టెంబర్1ప్రభాతవార్త:** కలిగిరి సిఐ వెంకటరమణను వింజమూరు టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు గంగపట్ల వెంగయ్య , క్రిస్టి యన్ మైనార్టీ సెల్ సభ్యులు బూదాల లక్ష్మణ్ లు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కలిగిరి సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.

## కాకర్ల వెంట సేవకులున్నారు



**వింజమూరు, సెప్టెంబర్1ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వెంట సేవకులున్నారే తప్ప దళారులు లేరని బ్లూమీడియా గుర్తుంచుకోవాలని వింజమూరు మండల బిసి సెల్ నాయకులు ముంతా శ్రీనివాసులు యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం తెలుగుదేశంపార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలల సమ యం అవుతుంటే ఇటీవల బ్లూమీడియా ఉదయగిరి సేవకుడైన ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌పై అసత్య ప్రచారాన్ని వండి వార్చిందన్నారు . గత ప్రభుత్వంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని దోచుకుతిన్న దళారులు త్వరలోనే బయటకు వస్తారన్నారు. ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ పేరుతో కోట్లాదిరూపాయలు సొంత నిధులు వెచ్చించి అన్న క్యాంటీన్, ఆరోగ్యసంజీవిని, పెళ్ళికానుకలు , అనారోగ్యబాధితులకు ఆర్థికసాయం , మహిళలకు ఉపాది ట్రైనింగ్ సెంటర్లు ఎన్నో కార్యక్రమాలను చేపట్టి ప్రజల హృదయాల్లో నిలిచిన వ్యక్తిపై అధికారంపోయిందనే బాధతో ప్రతి పక్షపార్టీ కి చెందిన బ్లూ మీడియా ఉద్దేశపూర్వకంగా నిందలు వేయడం తగదన్నారు. ఇకనైనా వాస్తవాలను గ్రహించి ప్రజల పక్షాన బ్లూ మీడియా నిలవాలని లేకుంటే బుద్ధి చెబుతారన్నారు.

## నైతికతే నిజమైన స్వేచ్ఛ : ఆసియా



**ఉదయగిరి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త** : మండల కేంద్రమైన ఉదయగిరిలో జమాతే ఇస్లామి హింద్ మహిళ విభాగం తరుపున సమావేశాన్ని ఆసియా అధ్యక్షతన నిర్వహించారు పలువురు మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి 31వ తేదీ వరకు 30 రోజులపాటు దేశవ్యాప్తం గా నైతికథే నిజమైన స్వేచ్ఛ అనే నినాదంతో ఉద్యమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ఉద్యమం యొక్క ముఖ్య ఉద్దేశం యువత అనైతిక అసాంఘిక అశ్లీల అరాచక అశాంతియుత పనులను స్వేచ్ఛాయుతమైన పద్ధతిగా భావిస్తూ కన్న తల్లిదండ్రులకు సమాజానికి ఇబ్బంది కలిగించడం నేడు దేశంలో మితి మీరు పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు యువత పెడదారులు పట్టి డ్రగ్స్ కి మాదకద్రవ్యాలకు మద్యానికి వివాహ ఏ తర సంబంధాలకు బానిసలై తోటి యువతను చంపడానికి లేదా ఆత్మహత్య చేసుకోవడానికి ప్రేరేపించే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని నేటి సమాజంలో విచ్చలవిడితనానికి ఇదొక నిదర్శనమని అన్నారు. దేశానికి వెన్నెముకగా ఉండాల్సిన యువత నేడు పక్కదోవ పట్టి దేశ అభివృద్ధికే కాకుండా సమాజం పట్ల చీడపురుగుల కొంతమంది తయారవుతున్నారని అవగాహన కార్యక్రమాలు లేకనే ఈ విధమైన పరిస్థితి ఏర్పడున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జమాతే ఇస్లామీ హింద్ ముఖ్య ఉద్దేశం దేశ వ్యాప్తంగా కుల మత భాష లింగ వర్ణభేదం లేని సమాజంలో యువత బాధ్యతయుతమైన మార్గంలో నడిపించడానికి మహిళా విభాగం కృషి చేస్తుందని అన్నారు. అందుకు అవగాహన కార్యక్రమాలను విద్యార్థులు తల్లిదండ్రులు విద్యావేత్తలు మత పెద్దలతో మీడియా ప్రతినిధులను భాగస్వాములుగా చేసుకొని విస్తృతమైన ప్రచారాన్ని కల్పిస్తామని అన్నారు. అంతేకాకుండా ముఖ్యంగా స్కూల్ లలో విద్యార్థుల స్థాయి వారి ఆలోచన విధానం సమాజం పట్ల మారే విధంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. అలాగే తల్లిదండ్రులు కూడా బాధ్యతాయుతంగా తమ పిల్లలను పెంచాలని సమాజానికి వెన్నుదన్నుగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులు దేనిని అన్నారు. యువత చేస్తున్న కొన్ని పొరపాట్లు వల్ల తల్లిదండ్రులు నరకం చూస్తున్నారని సమాజంలో తలెత్తుకోలేని పరిస్థితి ఉందని అందుకు మార్పు కచ్చితంగా అవసరం అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అల్సా నియా, అమీరా, మహమ్మ దీ. పర్వీ న్, సాదియ, రిహానా తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులు ఎమ్మెల్యేలకు వినతి పత్రం



**విడవలూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త** : విడవలూరు మండలంలోని పని చేసే జర్నలిస్ట్‌లకు ఇండ్ల స్థాలాలు మం జూ రు చెయాలని కోరుతూ ఆదివారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించి సమ స్యలను తెలియజేశారు. ఇళ్ల స్థలాలు , ప్రెస్ క్లబ్, విలేకరులకు ఆరోగ్యపరం గా, విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్, విలేకరుల కుటుంబంలో ఆరోగ్య పరంగా ఆదుకోవాలని కోరారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం కు ప్రజలకు వారదులగ పనిచేస్తున్న మీడియాకు ప్రాధాన్యత ఉంటుందని సమాజము కొరకు మేలు చేసే జర్నలిస్ట్ లకు న్యాయం చేస్తానని చెప్పారు. విడవలూరు మండలం ప్రింట్ మీడియా ఇచ్చిన వినతిని ఎమ్మెల్యే స్పందిస్తూ ఇండ్ల స్థలాల మంజూరు కొరకు చర్యలు తీసుకొంటామని చెప్పారు. విడవలూరు మండల నాయకులు బెజవాడ వంశీ కృష్ణరెడ్డి, చెముకుల కృష్ణ, చైతన్య. అడపాల శ్రీధర్‌రెడ్డి, కోడూరు కమాలకర్ రెడ్డి, ప్రింట్ మీడియా జర్నలిస్ట్‌లు, కొమారి, జనార్ధన్, ఎన్ యోహాను, కాకి. శివకుమార్, కప్పల శ్రీనివాసులు రాజాలు ఉన్నారు.

## సోమశిల జలాశయం రక్షణ పనుల్లో జాప్యాన్ని ఉపేక్షించం - మంత్రి ఆనం



**అనంతసాగరం, సెప్టెంబర్1ప్రభాతవార్త:** సోమశిల జలాశయం రక్షణ పనుల్లో జాప్యాన్ని ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించమని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం సోమశిల జలాశయంలో జరుగుతున్న ఆఫ్రాన్ నిర్మాణపనులను ఇంజనీరింగ్ అధికారులతో కలసి మంత్రి ఆనం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత నాలుగేళ్ళుగా సోమశిల భద్రత విషయమై గత ప్రభుత్వంతో ఏకధాటిగా పోరాటం చేశానని అయినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గత ప్రభుత్వం 97కోట్లు అభివృద్ధి పనులకు విడుదల చేసినా కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోయాయన్నారు. ఇంకా సుమారు 75కోట్ల మేర పనులు చేయాల్సి ఉందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సోమశిల భద్రతపై దృష్టి పెట్టిందన్నారు. స్వయంగా ముఖ్యమంత్రే సోమశిల జలాశయాన్ని సందర్శించి పనులు మొదలు పెట్టాలని ఆదేశాలిచ్చారన్నారు. పనులు చేస్తామని హామీ ఇచ్చిన కాంట్రాక్టర్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నా కాంట్రాక్టర్ సహకరించడం లేదన్నారు. ఆఫ్రాన్ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. తమ ప్రభుత్వానికి కాంట్రాక్టర్లు ముఖ్యం కాదని సోమశిల భద్రతే లక్ష్యమన్నారు. పనులను వేగవంతం పూర్తిచేసి సోమశిల జలాశయం ద్వారా రైతాంగానికి సాఫీగా సాగునీరు అందించడమే తమ ప్రధాన లక్ష్యంగా మంత్రి పేర్కొన్నారు. సోమశిల జలాశయం ఆఫ్రాన్ పనులు మొదలు పెట్టాలని సూచించినా 45రోజులు గడుస్తున్నా కాంక్రీట్ పనులు అనుకున్న స్థాయిలో జరగలేదన్నారు. సోమశిల అభివృద్ధి పనుల జాప్యంపై జిల్లా కలెక్టర్ , అధికారులతో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పనులు వేగంగా జరిగేలా నిర్ణయం తీసుకుంటామన్నారు. సోమశిల భద్రత , రైతాంగ ప్రయోజనాలే లక్ష్యంగా అభివృద్ధి పనుల విషయంలో ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈకార్య క్రమంలో సోమశిల ప్రాజెక్ట్ ఎస్ఇ బసిరెడ్డి వెంకటరమణారెడ్డి, తెలుగుగంగ ప్రాజెక్ట్ ఎస్ఇ రమణారెడ్డి, ఆర్‌డిఒ మధులత, డిఎఫ్ఒ చంద్రశేఖర్, స్థానిక ప్రజా ప్రనతినిధులు , నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు సెలవు దినంగా ప్రకటించిన విద్యాశాఖ



**ఉదయగిరి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త** : మండల కేంద్రమైన ఉదయగిరి లోని విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కురుస్తున్న అతి భారీ వర్షాలకు ఉప్పొం గుతున్న నదులు, వాగులు వలన ఎక్కడ కూడా విద్యార్థులకు ఇబ్బంది రాకుండా ఉండాలని ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడాలన్న ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సెప్టెంబర్ రెండవ తేదీన పాఠశాలలకు సెలవుదినంగా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించడంతో రెండవ తేదీ జరుగుతన్న పరీక్షలను సైతం వాయిదా వేసినట్లు ఆయన తెలి పారు. పత్రికా ప్రకటన ద్వారా ఈ విషయాన్ని విద్యార్థులకు తల్లిదండ్రులకు తెలియజేస్తున్నట్లు వర్షం తీవ్రత అధికంగా ఉండటం వలన తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని ఈ సందర్బంగా ఆయన సూచించారు.

## పవన్ జన్మదినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాల నిర్వహణ అభినందనీయం



**నెల్లూరు,సెప్టెంబరు1 ప్రభాతవార్త-విద్య** జనసేన అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కోణిదల పవన్‌కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ జిల్లా అద్యక్షులు అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని స్దానిక జనసేన పార్టీ జిల్లాప్రధాన కార్యాయంలో పవన్ జన్మదినోత్సవ వేడకల్లో భాగంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన నారాయణ విద్యాసంస్దల జిఎం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్‌ల తో కలిసి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంబించారు.ఈ సందర్బంగా అజీజ్ మాట్లాడుతు అభిమానులను సినిమాలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రామల్లో కూడా భాగస్వాములను చేసిన ఘగన మెగా కుటుంబానికే దక్కుతుందన్నారు. నాలుగురోజుల పాటూ పవస జన్మదిన్సోవ వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు, మెక్కల పంపిణీ, రక్తదాన శిబిరం, అవయవదాన శిబిరాలపై అవగాహన కల్పించటం వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించటం స్పూర్తిదాయకమని కోనియాడారు. నారాయణ విద్యాసంస్దల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతు రాక్షస పాలన నుండి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం కనపడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అన్నీ చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఒక్కరోజు ముందుగానే పెన్షన్స్ పంపిణీ చేపట్టిన ఘగతన తమదేదన్నారు. పవన్ జన్మదినోత్సవాన్ని వేడుకలా జరుపుకోవటం సంతోషంగా ఉందన్నారు. ఆ పార్టీ జాతీయ మీడియా ప్రతినిది వేములపాటి అజయ్‌కుమార్ మాట్లాడుతు జిల్లా జనసేన పార్టీ కార్యాలయం ఆద్వర్యంలో జనసేనాని జన్మదిన్సోతవాన్ని పురస్కరించుకుని అదినేత ఆకాంక్షలు తెలిపేలా క్లీన ఆంద్రాగ్రీన్ ఆంద్రా నినాదాన్ని ముందుకు తీసుకెల్లేం దుకు కృషిచేస్తున్నామన్నారు. ప్రస్తుతం నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 500మంది సభ్యుల్లు స్వచ్చందంగా రక్తదానం చేయటం జరిగిందన్నారు. దీనిని స్పూర్తిగా తీసుకుని రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నామని స్పష్టంచేశారు. సెప్టెంబరు 2న నర్తకి సెంటర్‌లో బారీ కేక్‌కటింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. అందరూ పాల్గొని వీటిని విజయవంతం చేయ్యాలని కోరారు. తోలుత జనసేన నాయకులు అజీజ్, వేమిరెడ్డికి పుష్పగుచ్చాలు అందించి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఈ ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, శ్రీరాం, అధికార ప్రతినిది కారంపూడి కృష్ణారెడ్డి, ఏటూరి రవికుమార్, పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి,మురళీరెడ్డి, రిషి యాదవ్, గుర్రం కిషోర్‌బాబు, ప్రసాద్‌యాదవ్ ,వీర మహిళలు నందిని, రేణుకా, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## బియ్యంతోపాటు చక్కర కూడా పంపీణి



**కోవూరు సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** కోవూరు మండలంలోని అన్ని గ్రామా లలో ఉన్న ఎండియు వాహనాల ద్వా రా రేషన్ కార్డు దారులకు సెప్టెంబర్ నెల నుండి బియ్యంతోపాటు చక్కెర కూడా పంపీణి చేయడం జరుగు తుందని ఈ విషయాన్ని కార్డు దా రులు గమనించాలని కోవూరు తహ సిల్దారు నిర్మలానందబాబా తెలిపారు.ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతు ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటించి కార్డు దారులకు సరుకులు సకాలంలో పంపీణి చేయాలన్నారు.ఎక్కడైనా కార్డు దారులను ఇబ్బందులకు గురి చేస్తే అటువాటి వారిపై చర్యలు తప్పవన్నారు.

## నేడు జనసేన ఆద్వర్యంలో సేవా కార్యక్రమాలు



కలువాయి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త జనసేన పార్టీ వ్యవస్దాపకులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకొని నేడు కలువాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జనసేన పార్టీ శ్రేణులు ఆదివారం ఒక సమావేశంలో తెలిపారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతు జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతు పవన్ కళ్యాణ్ పుట్టి రోజు సందర్భంగా కలువాయి గ్రామదేవత శ్రీకలువాయమ్మ దేవస్దానం నందు పూజా కార్యక్రమాల అనంతరం వృద్దుల ఆశ్రమం హోస్పటల్స్ నందు పలు సేవా కార్యక్రమాలు అదే విధంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈకార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు జనసేన అభిమానులు పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్దఎత్తున పాల్గోనాలని పిలుపునిచ్చారు.

## నేడు రక్తదాన శిబిరం



కోవూరు సెప్టెంబర్ 1 ప్రభాతవార్త కోవూరులోని పడుగుపాడు పంచాయితీ నేతాజి నగర్ ప్రాంతంలో సోమవారం ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు కోవూరు నియోజకవర్గ జనసేన నాయకులు సిహెచ్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు.ఈమేరకు ఆదివారం ఆయన మాట్లాడుతు ఈ రక్తదాన శిబిరానికి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గోని శిబిరాన్ని ప్రారంభిస్తారని అన్నారు. అదే విధంగా అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ అవకాశాన్ని జనసేన పార్టీనాయకులు,కార్యకర్తలు అభిమానులు ,యువత,పూర్తి స్దాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## బుచ్చి పట్టణంలో వాటర్ ట్యాంకులు పరిశుభ్రత



బుచ్చి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ పరిధిలో ఉన్న వాటర్ ట్యాంకులపైన ప్రత్కేక దృష్టి పెట్టినట్లు మున్సిఫల్ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు మొత్తం 13 వాటర్ ట్యాంకులలో 4 వాటర్ ట్యాంకులు వర్కింగ్ పోజిషన్‌లో ఉండగా మిగిలిన 9 శిథిలావస్థులో ఉన్నాయని తెలిపారు. ఖాజానగర్ ట్యాంకు 1.20 వేల లీటర్లు కెపాసిటి ,పార్కులో 90 వేల లీటర్లు,మంగలికట్ట 60 వేల క్యూసిక్కులు, వవ్వేరు సిదిలావస్దులో, ఇక మిగిలినవి అండర్ వాటర్ బోర్ పాయింట్స్ 80 ఉన్నాయని ఆయన తెలిపారు. వీటిలో కూడా 8 బోర్ పాయింట్స్ అండర్ వాటర్ లెవల్స్ తగ్గి నిరుపయోగంగా మారాయని తెలిపారు. రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుజాగ్రత్తగా నగరంలో ట్యాంకులు శుభ్రం చేసి బ్లీచింగ్ ద్రావణం పిచికారి పనిని చేపట్టి నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు వాటర్ ట్యాంకులు శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు.

## దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు రఫీ



కందుకూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త నేడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ రఫీ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సోమవారం ఉదయం 9.30గంటలకు మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా కందూరు పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీసు వద్ద ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుందని, అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పళ్ళు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కావున కందుకూరు పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.







